కేటీఆర్‌ను కలిసిన బోరబండ బీఆర్ఎస్ నేతలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను బోరబండకు చెందిన ఆ పార్టీ నాయకులు పలువురు బుధవారం తెలంగాణ భవన్‌లో కలిశారు. వారంతా కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో ఎన్.విజయకుమార్, సుధాకర్, దేవమణి, రజియా, శ్రీలక్ష్మి, అంజనేయులు, జేఎల్ మేరీ, అజయ్ కుమార్, ధర్మ, జానీ తదితరులున్నారు. – ఎర్రగడ్డ, జనవరి 1

రగ్గులు, పండ్లు పంపిణీ

బోరబండకు చెందిన స్వచ్ఛంద సంస్థ 'ధరిత్రి ఫౌండేషన్' ఆధ్వర్యంలో రోడ్లపై ఉంటున్న అనాథలకు బుధవారం రాత్రి రగ్గులు, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో ధరిత్రి ఫౌండేషన్ వైస్ చైర్మన్ నరసింహ, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, సభ్యులు ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, కేతన్, జైష్ణవి పాల్గొన్నారు. – ఎర్రగడ్డ, జనవరి 1

'సాగుబడి' రైతులకు పెద్ద బాలశిక్ష వంటిది

అమీర్‌పేట్, జనవరి 1: ప్రకృతి వ్యవసాయం చేస్తున్న వారికి మరింత శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చేలా తీర్చిదిద్దిన 'సాగుబడి' పుస్తకం రైతులకు పెద్ద బాలశిక్ష వంటిదని వక్తలు పేర్కొన్నారు. ప్రముఖ వ్యవసాయ రంగ నిపుణులు పంతంగి రాంబాబు ప్రకృతి సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంభిస్తూ ఫలితాలు సాధిస్తున్న రైతుల స్ఫూర్తిదాయక కథనాలను వివరిస్తూ రూపొందించిన 'సాగుబడి' పుస్తకావిష్కరణ బుధవారం అమీర్‌పేట్‌లో కేంద్ర సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్ ఆవిష్కరించారు.

తాగమన్నారు..ఊదమన్నారు

- న్యూ ఇయర్ వేడుకల్లో.... పోలీసులకు చిక్కిన మందు బాబులు
- పంజాగుట్ట పీఎస్ పరిధిలో 49....
- రికార్డు స్థాయిలో 550 పాయింట్లు

ఖైరతాబాద్, జనవరి 1 : న్యూ ఇయర్ సందర్భంగా మందు బాబులు మస్తు మజా చేశారు. పూటుగా తాగి రోడ్డెక్కారు. పోలీసులు ఏర్పాటు చేసిన చెకింగ్‌పాయింట్స్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరిపోయారు.

- పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన తనిఖీల్లో వెంగళరావుపార్కు వద్ద 17, గ్రీన్ ల్యాండ్స్ వద్ద 32 మందికి బ్రీత్ అనలైజింగ్ పరీక్షలు చేయగా, మొత్తం 49 మందిపై కేసులు నమోదు చేశారు.
- వెంగళరావుపార్కు వద్ద జరిగిన తనిఖీల్లో ఓ వ్యక్తికి ఏకంగా రికార్డు స్థాయిలో 550 పాయింట్లు వచ్చాయి. దీంతో అతడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.
- ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడుగుళ్లు, కామత్ హోటల్ రోడ్‌లో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో 34 మందిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

నారాయణగూడలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ

44మందిపై కేసులు

హిమాయత్‌నగర్: నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో మద్యం తాగి వాహనాలను నడిపిన 44మంది వాహనదారులపై నారాయణగూడ ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు. ట్రాఫిక్ సీఐ ఎం.సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి నుండి బుధవారం తెల్లవారు జాము వరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం తాగి వాహనాలను నిర్లక్ష్యంగా నడిపిన 44మందిని గుర్తించి అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశామని,ఇందుల్లో ఆరు కార్లు, ఒక ప్రైవేట్ బస్సు,రెండు ఆటోలతో పాటు ముప్పై ఐదు బైక్‌లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి కోర్టులో హాజరు పరుస్తామన్నారు.మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడుతున్నారని, మద్యం సేవించిన సమయంలో వాహనాలను నడపవద్దని వాహనదారులకు సూచించారు.

వెస్ట్‌జోన్‌లో 216 మంబిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

–11 ప్రాంతాల్లో తనిఖీలు

బంజారాహిల్స్,జనవరి 1: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వెస్ట్‌జోన్ పరిధిలో మోతాదుకు మించి మద్యం సేవించి వాహనాలు నడిపించిన 216 మంది వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారు జాము వరకు బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 11 ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. వెస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ హరిప్రసాద్ అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను పర్యవేక్షించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిస్తే కఠినచర్యలు ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు ముందుగానే హెచ్చరికలు జారీ చేసినా పలువురు మద్యం సేవించి ట్రాఫిక్ పోలీసులకు చిక్కారు. జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పరిధిలో అత్యధికంగా 65మంది డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డారు.ఎస్ఆర్‌నగర్‌లో 64మంది, పంజాగుట్ట ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 49మంది, బంజారాహిల్స్ ట్రాఫిక్ పరిధిలో 38మంది మందుబాబులు పట్టుబడ్డారు. వీరిపై కేసులు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు వాహనాలు స్వాధీనం చేసుకుని పీఎస్‌లకు తరలించారు.

బండ్లగూడ పరిధిలో ..22 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

బండ్లగూడ: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొకుని ఎలాంటి అవంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.అన్ని కూడలీలో పోలీసులు చెక్ పాయింట్ ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలను నిర్వహించారు.డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మొత్తం 22 కేసులను నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌గౌడ్ తెలిపారు.

వెస్ట్‌జోన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌ను పర్యవేక్షిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్

కార్మికుల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు

హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో డైరీని ఆవిష్కరిస్తున్న కార్మిక సంఘాల నేతలు

హిమాయత్‌నగర్,జనవరి1: రాష్ట్రంలోని కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు హక్కుల సాధన, పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు అన్నారు.బుధవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో కార్మిక సంఘాల ఆత్మీయ సమ్మేళనం, ఏఐటీయూసీ ముద్రించిన నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసు ఫ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్,ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ,ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్,సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్,కార్యదర్శి జి.వెంకటేశ్, టీయుసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం మాట్లాడారు.కార్మికుల సంపూర్ణ సంక్షేమాన్ని అందించిన 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం సవరించి 4 లేబర్ కోడ్‌లను తీసుకురావడం వల్ల కార్మిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. కార్మికుల రక్షణ,ఉద్యోగ భద్రత, చట్టాల అమలు కోసం జరిగే పోరాటాలలో కార్మికులు భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.ప్రేం పావని,రత్నాకర్,రాష్ట్ర కార్య దర్శి బి.వెంకటేశం,నేతలు పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు: నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డిని ఆమె నివాసంలో కొలన్ సుభాష్‌రెడ్డి, రమేష్‌ముదిరాజ్ తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. – మైలార్‌దేవ్‌పల్లి

సర్వీసింగ్ సెంటర్ ముసుగులో కెమికల్ పారబోత

శంషాబాద్ రూరల్, జనవరి 1 : సర్వీసింగ్ సెంటర్ ముసుగులో కెమికల్ వ్యర్థాలను పారబోస్తుండడంతో అటుగా వెళ్తున్న ప్రయాణికులు ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి రైల్వే కమన్ వద్ద హమిదుల్లానగర్ గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కన శివ సాయి లారీ సర్వీసింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. అయితే అక్కడికి వస్తున్న పెద్దపెద్ద కెమికల్ ట్యాంకర్లను సర్వీసింగ్ పేరుతో శుభ్రం చేసి అందులో ఉన్న కెమికల్‌ను మురుగు కాల్వలోకి వదులుతున్నారు. దీంతో కెమికల్ దుర్వాసనతో చుట్టు పక్కల వారికి కంటిమీద కునుకు లేకుండా పోతుంది. సర్వీసింగ్ సెంటర్ పేరుతో కెమికల్ వ్యర్థాలను వదులుతున్న వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

తొండుపల్లి వద్ద సర్వీసింగ్ సెంటర్ పేరుతో కెమికల్ ట్యాంకర్లను శుభ్రం చేస్తున్న నిర్వాహకులు

మందుబాబుల హల్‌చల్

వెంగళరావునగర్, జనవరి 1 :న్యూఇయర్ వేడుకల సందర్భంగా చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఓ యువకుడు మద్యం మత్తులో బైక్ నడుపుతూ పట్టుబడడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో ఆ యువకుడు తన సోదరుడిని,స్నేహితులను పిలిపించి ట్రాఫిక్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. మందుబాబుల దాడిపై మధురానగర్ పోలీసులకు కానిస్టేబుల్ ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం..న్యూఇయర్ వేడుకల సందర్భంగా ఎస్.ఆర్.నగర్ మెట్రో స్టేషన్ వద్ద ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా బేగంపేటకు చెందిన పుప్పాల సంజయ్ (21) తన బైక్‌పై వస్తుండగా..పోలీసులు అతడిని ఆపి బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ నిర్వహించగా 124 పాయింట్లుగా నమోదైంది. సంజయ్ పై కేసు నమోదు చేయగా.. పోలీసులతో సంజయ్ వాగ్వాదానికి దిగి తన సోదరుడికి,స్నేహితులకు ఫోన్ చేసి పిలిపించాడు. అక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులతో గొడవకు దిగారు. ట్రాఫిక్ కానిస్టేబుల్ రమేష్‌ను తోసేయడంతో కిందపడిపోయాడు. దాడికి పాల్పడ్డ బేగంపేట్‌కు చెందిన రాజేష్(23)రాహుల్(19)మహేష్(21)సంజయ్‌పై మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

లక్ష పుష్పార్చన : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ టీఎన్‌జీవోస్ కాలనీలోని వెంకన్నగుట్ట శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం లక్ష పుష్పార్చన పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవాలయాన్ని వివిధ రకాల పూలు, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. తెల్లవారు జాము నుంచే దేవాలయంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక

పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దేవాలయంలో నిర్వహించిన లక్ష పుష్పార్చనలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి పూలతో పూజలు చేశారు. అనంతరం స్వామి వారి పల్లకీ ఊరేగింపును భారీ ఎత్తున నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో దేవాలయానికి చేరుకొని స్వామి వారిని దర్శించుకున్నారు. – మైలార్‌దేవ్‌పల్లి

జీసెస్ క్రైస్ట్ ప్రేయర్ మినిస్ట్రీస్ చర్చిలో ప్రార్థనలు

క్రైస్తవులంతా బైబిల్ విశ్వాసాలను పాటిస్తూ పేదలకు సాయం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జాజాల రుద్రకుమార్‌లు పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ లక్ష్మీగూడలో జీసెస్ క్రైస్ట్ ప్రేయర్ మినిస్ట్రీస్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు స్వీట్లు, క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మత పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. – మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 1

ట్యాంక్‌బండ్‌పై ..యువత సందడి

నయాజోష్‌లో యువత

కేక్‌లు కట్ చేసి సంబురాలు పోటెత్తిన పలు ఆలయాలు

బంజారాహిల్స్,జనవరి 1: నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ డివిజన్ల పరిధిలోని ఆలయాల్లో భక్తులు పోటెత్తారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మగుడి, శ్రీనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం, జూబ్లీహిల్స్‌లోని టీటీడీ ఆలయంలో పెద్ద ఎత్తున భక్తులు దర్శనాలకు రావడంతో సమీప ప్రాంతాలన్నీ కిటకిటలాడాయి. నూతన సంవత్సరం సందర్భంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ నివాసం వద్ద కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్న చిన్నారులతో కలిసి చైర్మన్ నందమూరి బాలకృష్ణ న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్నారు. వారితో కలిసి కేక్ కట్ చేయడంతో పాటు చిన్నారులకు బహుమతులు అందజేశారు.

డ్యాన్స్‌లు చేస్తూ..ఉత్సాహంగా

బండ్లగూడ: నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ ఘనంగా జరుపుకున్నారు. డీజేలు పెట్టి డ్యాన్స్‌లు చేస్తూ యువత ఉల్లాసంగా అర్ధరాత్రి వరకు మేలుకొని నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.బండ్లగూడ,రాజేంద్రనగర్,శివరాంపల్లి,బుద్వేల్,హిమయత్‌సాగర్,హైదర్‌షాకోట్, పీరంచెరువు తదితర ప్రాంతాల్లో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. మహిళలు తమ ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

అందరి జీవితాల్లో సంతోషం నింపాలి

వెంగళరావునగర్: కొత్త ఏడాది సందర్భంగా అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని కన్జ్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవిశేఖర్ రెడ్డి అన్నారు. రహ్మత్ నగర్ డివిజన్ బ్రహ్మశంకర్ నగర్ లోని శాలేమ్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి ప్రతినిధులు పాస్టర్ రివరెండ్ సురేష్‌బాబు,రివరెండ్ వినోద్ కుమార్, బ్రదర్ అశోక్,బ్రదర్ మాచర్ల పీటర్ పాల్, మేరీ,వినోద్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్న చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ

కేటీఆర్‌కు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు

మైలార్‌దేవ్‌పల్లి: మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బుధవారం అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొత్తూర్ మల్లేష్ ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు.

నూతన సంవత్సరం సందర్భంగా తన నివాసంలో స్థానికులతో కలిసి కేక్ కట్ చేస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

మల్లేష్‌ముదిరాజ్‌కు శుభాకాంక్షలు

మణికొండ: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ఆధ్వర్యంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. నూతనంగా గుడిమల్కాపూర్ చైర్మన్‌గా ఎన్నికైన తలారి మల్లేష్‌ముదిరాజ్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకరయ్య, తలారి మల్లేష్‌ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయం చైర్మన్ మధుసుదన్‌రెడ్డి, చంద్రశేఖర్, ఓంప్రకాష్ తదితరులున్నారు.



ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
CCCA NO: 165 OF 2016

Between:

B.Balaraju, S/o. Late Sri B.Komaraiah, Hindu, Aged about 58 years, Occ: Retd. B.H.E.L. Employee, R/o. H.No. 8-3-167/A/1, Vikaspuri (Vikasnagar), Yousufguda (Erragadda Extn.), Hyderabad.

...APPELLANT / PLAINTIFF

AND

1. Vikasapuri Cultural & Welfare Society, with its Office premises at Community Centre, Vikaspuri Park, Yousufguda (Erragadda Extn.), Hyderabad, Rep. by its President Mr. P.R.R. Roy.
2. Mr. P.R.R. Roy, S/o. Not known to the Plaintiff, Hindu, Aged about 60 years, Occ: President, Vikaspuri Cultural & Welfare Society, Occ: Retd. Employee, R/o. H.No. 8-3-167/A/37, Vikaspuri (Vikasnagar), Yousufguda (Erragadda Extn.), Hyderabad.
3. Sri T.V.V. Satyanarayana, S/o. Not known to the Plaintiff, Hindu, Aged about 60 years, Secretary, Vikaspuri Cultural & Welfare Society, Occ: Retd. Employee, R/o. H.No. 8-3-167/A/52, Vikaspuri (Vikasnagar), Yousufguda (Erragadda Extn.), Hyderabad.
4. M/s. B.H.E.L.(R&D) Employees Co-Op. Housing Society Ltd., (Regd. No. TAB/122) with its Regd. Office at 50, Sabastian Road, Secunderabad-500 003, presently located at B.H.E.L. (R&D) site, Vikasnagar, Hyderabad, Rep. by its President.

...RESPONDENTS / DEFENDANTS

To

M/s. B.H.E.L. (R&D) Employees Co-Op. Housing Society Ltd., (Regd. No. TAB/122), with its Regd. Office at 50, Sabastian Road, Secunderabad-500 003, presently located at B.H.E.L. (R&D) site, Vikasnagar, Hyderabad, Rep. by its President.

(Respondent No. 4)

Take Notice that, aggrieved by the Judgment and Decree Dated 30-03- 2016 passed in O.S.NO. 1821 OF 2007 before the Additional Judge-Cum-VI Senior Civil Judge, City Small Causes Courts at Hyderabad, my Client Sri B.Balaraju, S/o. Late Sri B.Komaraiah, preferred the above Appeal, which is adjourned by the Hon'ble High Court for the state of Telangana to 21-01-2025 for your appearance represented by your President. Please make it convenient either to appear in person or through your authorized representative/ Attorney, failing which necessary orders will be passed by the Hon'ble Court.

Sd/- Y. ASHOK RAJ, Advocate
5-9-22/44, F-3, Adarsh Nagar,
Hyderabad-500 063,
Mobile No: 9849021906.